నేడు సాయి ఆలయంలో పంచాంగ శ్రవణం

చైతన్యపురి: విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన ఉత్సవాలను దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో వైభవంగా జరుపుతున్నట్లు ఆలయ చైర్మన్ బివి.శ్యాంకుమార్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు బాబా వారిని పంచదార దండతో అలంకరణ, 7.30లకు ఉగాది పచ్చడి వితరణ, 8 గంటలకు పండితులచే వేదాశీరవచనం, 10 గంటలకు శ్రీమాన్ దరూరి మురళీధరాచార్యులుచే పంచాంగ శ్రవణం, సాయంత్ర 7 గంటలకు ప్రత్యేక పల్లకి కార్యక్రమం ఉంటుందన్నారు.

అమావాస్య అన్నదానం



ఎల్‌బీనగర్: అమావాస్య సందర్భంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ దర్గస్థలి శ్రీ ఉమారామలింగేశ్వరా దేవాలయం వద్ద శనివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. లక్ష్మీప్రసన్న గౌడ్, సతీష్‌కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గుప్తా, సునీల్‌కుమార్, అభిషేక్‌కుమార్, వేణుగోపాల్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి


పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్: ఉగాది, శ్రీరామ నవమి సమీపిస్తున్నందున సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆమె సైదాబాద్‌లోని ఆస్మాన్‌గఢ్, సైదాబాద్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, ఎస్‌బీహెచ్ కాలనీల్లోని ఆలయాల వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. భూలక్ష్మీనగర్‌లోని భూలక్ష్మీ ఆలయం పరిసరాల్లో పేరుకుపోయిన మట్టి దిబ్బలను సిబ్బందితో తొలగించారు. హౌజింగ్ బోర్డు కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే రథయాత్రకు ఇబ్బందులు తలెత్తకుండా కాలనీలోని రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందితో తొలగింపజేశారు.

బీజేపీ పటిష్టతకు కృషిచేస్తా

సైదాబాద్: పాతబస్తీలో బీజేపీ పటిష్టతకు కృషి చేస్తానని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తోట అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన ఆయనను శనివారం కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డితో కలిసి సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చొరవ చూపుతానన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.11, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.18, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.16, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.40, మునగ రూ.23, కందగడ్డ రూ.70, బీట్‌రూట్ రూ.17, కీర రూ.18, బీన్స్ రూ.55, క్యాప్సికమ్ రూ.35. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

సైదాబాద్: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి కోరారు. గోరక్షణ కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 5150 కిలో మీటర్లు మహా పాదయాత్ర నిర్వహించిన ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌కు చెందిన అఖిల భారత గోసేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శనివారం నగరానికి చేరుకున్నారు. చంపాపేట రహదారి భారత్ గార్డెన్ వద్ద అయన బృందానికి కార్పొరేటర్ స్వాగతం పలికారు. అనంతరం భారత్ గార్డెన్ నుంచి లక్ష్మీనగర్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఉత్సాహంగా స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం నారాయణ పాఠశాలలో శనివారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని తాము నేర్చుకున్న వివిధ అంశాలను వివరించారు. విద్యార్థుల తమ ప్రతిభను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీజీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ నీరజ, ఏఓ రమేష్, మీనా, శిరీష, స్వామి, స్వర్ణలత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌ల అందజేత

దిల్‌సుఖ్‌నగర్: చైల్డ్‌కేర్ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి బెంగళూరుకు చెందిన గార్డియన్స్ ఆఫ్ డ్రీమ్స్ సంస్థ ఒక్కొక్కరికి రూ. 50 వేల విలువ గల ల్యాప్‌టాప్‌లు అందజేశారు. ఆర్‌కేపురం చిత్రలేవుట్ కాలనీలోని అనాథ గృహ విద్యార్థి ఎస్ శివ ఇంటర్మీడియట్ లో 97 శాతం, ఎస్ఎస్‌సిలో జి. కార్తిక్ 95 శాతం సాధించిన సందర్భంగా విద్యార్థులకు బహుమతిగా పంపించారని గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ తెలిపారు.

డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తాం

చైతన్యపురి: డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా అన్నారు. ద్వారకాపురి కాలనీ రోడ్డు నంబర్-7 లో డ్రైనేజీ సమస్య గురించి కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వాటర్‌వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, డ్రెయిన్స్ ఇన్‌చార్జి శ్రీకాంత్‌తో కలిసి శనివారం పర్యటించారు. వాటర్‌వర్క్స్ సీవరేజ్ డీజీఎం రవివర్మతో మాట్లాడి 14 మీటర్ల లైన్‌తో మెయిన్ ట్రంక్‌లైన్‌లో కలపాలని కోరారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నారాయణరావు, శంకర్, శాస్త్రి, స్థానిక బీజేపి నాయకులు నవీన్ యాదవ్, పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





మార్కెట్‌కు ఉగాది శోభ

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మలక్‌పేట్, మహేశ్వరం, యాఖుత్‌పుర నియోజకవర్గాల్లోని మార్కెట్లు కిటకిటలాడాయి. కొత్తపేట్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ తదితర చౌరస్తాల్లో కొత్త మట్టి కుండలు, మామిడి, వేప ఆకులు, పూత, మామిడి కాయల కొనుగోలు చేసేందుకు వస్తున్న వారితో ఆయా ప్రాంతాలన్నీ కిక్కిరిశాయి. దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, మలక్‌పేట్, సరూర్‌నగర్, అక్బర్‌బాగ్, సైదాబాద్, ఓల్డ్‌మలక్‌పేట్, ఐఎస్‌సదన్, మాదన్నపేట్ ప్రాంతాల్లోని దేవాలయాలలో ప్రత్యేక పూజలకోసం సిద్ధం చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలమాలలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమానికి అన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

–దిల్‌సుఖ్‌నగర్

అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదు


ఔట్‌లెట్ వ్యవస్థ ఏర్పాటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: డ్రైనేజీ ఔట్‌లెట్ విషయంలో కొంతమంది అడ్డుపడుతున్నారని, అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. హయత్‌నగర్ పరిధిలోని వీరన్నగుట్ట బస్తీలో శనివారం ఆయన పర్యటిస్తూ మాట్లాడారు. బస్తీ దవాఖానా పక్కన డ్రైనేజీ ఔట్‌లేట్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పక్కన ప్రైవేట్ స్థలం నుంచి డ్రైనేజీ వ్యవస్థను తీసుకోవాల్సిన వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో స్థల యజమాని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సన్నిహితులు కావటంతో వారితో మాట్లాడి డ్రైనేజీ వ్యవస్థ వెళ్లేందుకు వీలుగా కొంత స్థలాన్ని ఇవ్వాలని కోరగా వారు అంగీకరించారని తెలిపారు. స్థల యజమానులు సుమారు 560 ఫీట్ల పొడవుతో రెండు ఫీట్ల డయాతో ఔట్‌లేట్ వేయటం జరుగుతుందని పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ మండల రెవెన్యూ అధికారులతో పలు దఫాలుగా చర్చించి ట్రంక్‌లైన్ ఏర్పాటుకు సర్వే చేయటం జరిగిందని వివరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ట్రంక్‌లైన్ ఔట్‌లెట్ ఏర్పాటు చేస్తామని, కాలనీవాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, అనిల్‌కుమార్, చంద్రారెడ్డి, నర్సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఆకుల సత్యం, మహేందర్, ఇరిగేషన్ అధికారులు శుక్లాజా, సతీష్, పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరు


శ్మశానవాటికలో పనులను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: ఆటోనగర్‌లోని హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. శ్మశానవాటికలో చేపట్టనున్న అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించిన మాట్లాడారు. ఆటోనగర్ హిందూ శ్మశానవాటికకు రూ.54 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. శ్మశానవాటికలోని పవర్‌బోర్ మోటారు, ఇనుప సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని సమీప కాలనీవాసులు కలిసి వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దహన సంస్కారాలకు అడ్డుగోలుగా నగదు తీసుకోవద్దని, పేదలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీలవాసులు అంజయ్యగౌడ్, చంద్రారెడ్డి, సయ్యద్‌జానీ, దామోదర్‌గౌడ్, రవిచంద్ర, దశరథ, ప్రసాద్, అనిల్, కాటికాపర్లు ఈశ్వర్, శ్రీకాంత్, చంద్రమోహన్ నాయకులు హరీష్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యమకారులు

నాగోలు: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలో భాగంగా శనివారం ఎల్‌బీనగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్‌లోని శ్రీకాంత్‌చారి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. ఏప్రిల్ 21న సీతాఫల్ మండిలోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల స్థలం, రూ. 25 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోర శ్యామసుందర్ గౌడ్, మారోజు రామాచారి, బిరెల్లి వెంకటరెడ్డి, కొండ్రా శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వీరాస్వామి పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలి



జలదినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ

మన్సూరాబాద్: నీటి వృథాను అరికట్టడంతో పాటు నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సూచించారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ, జలమండలి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీనివాసనగర్‌కాలనీలో ప్రపంచ జలదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ.. వేసవిలో నీటిని పొదుపుగా వాడాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, సీడ్ సంస్థ సీఈఓ నాగబ్రహ్మాచారి, మేనేజర్ రాజు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు థామస్, జనార్ధన్‌రెడ్డి, సాయిలు, వినోద్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

లోటస్‌ల్యాప్ స్కూల్‌లో...

హయత్‌నగర్ లోటస్‌ల్యాప్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవంలో జలమండలి మేనేజర్ రాజు హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను నీటి వృథాను అరికట్టేలా చూడాలన్నారు. నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నీటి వృథాను అరికడుతామని ప్రతిజ్ఞ చేశారు.

'షడ్రుచుల సమ్మేళనం.. షీర్‌కుర్మా తీయదనం


ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు


షీర్‌కుర్మా తాగుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

నాగోలు: పండగలు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయిని జైపురికాలనీలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉగాది, రంజాన్ పండగలను పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు నిర్వహించారు. పచ్చడి చేస్తూ తయారీ చేసే విధానాన్ని దానికి వాడే షడ్రుచులు వాటి ప్రాధాన్యతను వివరించారు. అలాగే ముస్లిం సోదరులు పవిత్రంగా భావించి జరుపుకునే పండుగ రంజాన్ పండగ రోజు ప్రతి ఇంట్లో తయారుచేసే షీర్‌కుర్మా తయారు చేసి సేవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరీ బ్యూల, మల్లేశం, సుధారాణి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లలిత, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి లీకేజీలకు మరమ్మతు


మరమ్మతు చేయిస్తున్న అల్తాఫ్

సాక్షి ఎఫెక్ట్..

మలక్‌పేట: అక్బరబాగ్‌లోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి లీకేజీలతో విలువైన నీళ్లన్నీ వృథాగా పారుతున్నాయి. ఈ సమస్యలపై శనివారం సాక్షిలో 'లీకేజీ..జర దేఖోజీ' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. ఏరియా మేనేజర్ అల్తాఫ్ సిబ్బందితో కలిసి లీకేజీలను పరిశీలించారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ ఎదురుగా, మలక్‌పేట బీ–బ్లాక్ ప్రాంతాల్లో లీకేజీలకు మరమ్మతు చేశారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గం చూపిన 'సాక్షి'కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

నాగోలు: తాగునీటిలో డ్రైనేజ్ మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో ఫేజ్-2లో మంచినీటిలో మురికి నీరు కలిసి సరఫరా అవుతుందని స్థానికులు ఫిర్యాదు మేరకు శనివారం ఆయన కాలనీకి వెళ్లి సమస్యను పరిశీలించారు. తాగునీరు కలుషితం కాకుండా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఖాజాబాగ్‌లో పాఠశాల నిర్మించండి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధి ఖాజాబాగ్‌లోని ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక సైదాబాద్ మండలం కన్వీనర్ షేక్ మహమూద్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన సంఘం ప్రతినిధులు, సీపీఐ నాయకులతో కలిసి సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుబ్రహ్మణ్యనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల భవనంలో స్థలం కొరత కారణంగా ప్రైమరీ, ఉన్నత తరగతుల విద్యార్థులకు షిఫ్టింగ్ విధానంలో తరగతులు నిర్వహిస్తుండటంతో డ్రాప్ అవుట్ సంఖ్య పెరుగుతుందని తాము గుర్తించామన్నారు. బస్తీలు, మురికివాడల పిల్లలు ఎక్కువగా చదువుకునే ఈ పాఠశాలకు అదనంగా సమీపంలోని ఖాజాబాగ్‌లోని ప్రభుత్వ స్థలంలో పాఠశాల నిర్మించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో శంకర్ నాయక్, రఘుపతి నాయక్, రమేష్, రూప్‌సింగ్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి సాయిలక్ష్మి పాల్గొన్నారు.

నియామకం

చాదర్‌ఘాట్: అజంపురా డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన సీనియర్ నాయకుడు మహమ్మద్ గౌసుద్దీన్‌ను శనివారం పలువురు నాయకులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్, ఆకుల రాజు, మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూగర్భ జల సంరక్షణ అందరి బాధ్యత

హస్తినాపురం: భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం డివిజన్ పరిధిలోని ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్‌కాలనీలో వారం రోజుల పాటు జలమండలి, సేమ్‌ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ.. నీటిని సంరక్షించుకోవడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ, సేమ్‌ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి.సురేందర్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డేరింగుల కృష్ణ, నర్సింగ్‌రావు, అఖిల్, కిరణ్‌కుమార్, లింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్‌రాజు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హస్తినాపురం: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. హస్తినాపురంలోని మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్లో వచ్చేనెలలో నిర్వహించనున్న షిరిడీ సాయి అష్టాంగ పది రోజుల యోగా శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను శనివారంకృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు.